తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

19 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 180

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna







# బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ వైపా?

- అదానీ, ప్రధానీ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈ అవినీతిపై మీ వైఖరేంటి ? బీఆర్ఎస్‌కు సీఎం సూటి ప్రశ్న
- అక్రమాలపై శాసనసభలో చర్చకు కాంగ్రెస్ సిద్ధమంటూ స్పష్టీకరణ
- తన స్నేహితుడిని కాపాడుకునేందుకే మోడీ యత్నిస్తున్నారని విమర్శ
- అదానీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్‌భవన్ ఎదుట ధర్నా
- పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, కాంగ్రెస్ నేతలు

తరంగాలుహైదరాబాద్

అదానీ అవినీతిపై బీఆర్ఎస్ తన వైఖరి వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ పార్టీ తన విధానం ప్రకటించకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకలతో పాటు మణిపూర్ అల్లర్ల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ 'చలో రాజ్‌భవన్' కార్యక్రమాన్ని బుధవారం

-మిగతా 2 లో



# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- మంత్రి పదవి నుంచి తొలగించాలి : ఖర్గే
- అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదు : రాహుల్

తరంగాలున్యూఢిల్లీ

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్ దద్దరిల్లింది. 'జై భీమ్.. జైజై భీమ్', 'అమిత్ షా క్షమాపణ చెప్పాలి' అంటూ నినాదాలు హెూరెత్తాయి. అమిత్ షాను కేంద్ర హెూంమంత్రిని పదవి నుంచి తొలగించాలంటూ

-మిగతా 2 లో



# మీరు పన్నులేస్తే మేమూ వేస్తాం..

## భారత్‌కు ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ తరంగాలు

తమ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారత్ సహా పలు దేశాలు అధిక పన్నులు వేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం

-మిగతా 2 లో

## భూ భారతితో

# ప్రతి ఎకరాకూ భద్రత


- అనుభవదారుని కాలం మళ్లీ చేర్చాం
- ప్రతి రైతుకూ భూధార్ కోడ్
- పార్ట్-బి భూముల సమస్యను పరిష్కరిస్తాం
- సాదాబైనామాలకు చట్టబద్ధత కల్పిస్తాం
- అప్పిలేట్ ట్రిబున్యళ్ల ఏర్పాటు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి




తరంగాలుహైదరాబాద్

భూ భారతి చట్టం-2024 ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ భద్రత కల్పించడమే లక్ష్యంగా బిల్లును ప్రవేశపెడుతున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అనుభవదారుని కాలాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.

-మిగతా 2 లో



# నివాసమున్న గృహాలను హైడ్రా కూల్చదు

- -ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చేస్తాం
- -అనుమతులు ఇచ్చిన అధికారులు కూడా బాధ్యులే..
- - భూ కబ్జాల వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులపై కఠిన చర్యలు
- -కమిషనర్ ఐజీ రంగనాథ్

హైదరాబాద్

హైడ్రా ఏర్పడక ముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదని, అయితే ఎఫ్‌టీఎల్‌లో

-మిగతా 3 లో




# జమిలి బిల్లుపై 31 మందితో జెపిసి

## -1 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులకు చోటు

న్యూఢిల్లీ

'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పరిశీలించడానికి 31 మంది సభ్యులతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడానికి రాజ్యాంగం, సంబంధిత

-మిగతా 2 లో



# కోర్టు తలుపులు తెరిచే వుంటాయి

## ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేసే రైతులకు సుప్రీం హామీ

తరంగాలున్యూఢిల్లీ

ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతుల కోసం తమ తలుపులు తెరిచే వుంటాయని, అవసరమైన సూచనలు, సలహాలు పొందవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ సమస్యల గురించి చెప్పడానికి వారు

-మిగతా 2 లో

## డ్రంకెన్ డ్రైవ్‌తో

# అసెంబ్లీ హీట్



- హరీశ్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వాగ్వాదం
- కాళేశ్వరంపై పదివేల కోట్లు దోచుకున్నవ్ : కోమటిరెడ్డి
- తాగొచ్చి సభలో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు : హరీశ్‌రావు
- ఇరువురి వ్యాఖ్యలను తొలగిస్తున్నట్టు స్పీకర్ ప్రకటన

తరంగాలు-హైదరాబాద్

శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఒకరిపై మరొకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ వైపా?

(మొదటి తరువాయి)

చేపట్టింది. పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్లకార్డులు, జెండాలు పట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి, అదానీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్‌భవన్‌కు దగ్గర్లో ర్యాలీని పోలీసులు నిలుపుదల చేయడంతో సీఎంతో పాటు మంత్రులు, ఇతర నేతలు అక్కడే రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందంలో భాగంగానే అదానీ మీద నమోదైన కేసు గురించి స్పందించడం లేదని విమర్శించారు. ”అరెస్టుల నుంచి తప్పించుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీకి లొంగిపోయింది. అందుకే అదానీపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత మాట్లాడటం లేదు. పార్లమెంట్‌లో వారి విధానమేంటో చెప్పాలి. మోడీ, కేసీఆర్ వేర్వేరు కాదు. ఇద్దరూ నాణేనికి బొమ్మాబొరుసు. వారికి చిత్తశుద్ధి ఉంటే అదానీ అవినీతిపై జేపీసీకి డిమాండ్ చేయాలి. ఆ పార్టీ కోరితే శాసనసభలో చర్చకు అనుమతిస్తాం. జేపీసీ కోసం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దాం. బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ వైపా? వెల్లడించాలి” అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల ముందు అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏండ్లు కష్టపడి అనేక జాతీయ సంస్థలను సృష్టిస్తే వాటిని మోడీ తన మిత్రులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిందని అమెరికా అత్యున్నత దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఫారెన్ కరెప్షన్ యాక్ట్ ప్రకారం అదానీ సంస్థలపై కేసు నమోదు చేసినా ఇప్పటి వరకు కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ”భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకుపోయాయి. అక్రమ వ్యాపారాల కోసం ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నాయి. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చకు, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోడీ యత్నిస్తున్నారు. అదానీకి అమెరికా జైలా? తీహార్ జైలా? అనేది మోడీ నిర్ణయించాలి. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం” అని సీఎం రేవంత్ హెచ్చరించారు. ”సడక్‌సే సంసద్ తక్ గాంధీనే హమ్‌కో లడ్‌నే సిఖాయా” మేం గాంధీ వారసులం. అదానీ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గత కొంతకాలంగా అల్లర్లతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను ప్రధాని సందర్శించి శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

(మొదటి తరువాయి)

రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. బుధవారం పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష పార్టీలు అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళన చేపట్టాయి. కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, సిపిఎం, ఆర్‌జెడి, ఎస్‌పి, ఆప్, జెఎంఎం, ఐయుఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, సిపిఐ, ఆర్‌ఎస్‌పి తదితర పార్టీల నేతలు ఆందోళనలో పాల్గొన్నారు. రాజ్యసభ, లోక్‌సభ ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ, టిఆర్ బాలు (డిఎంకె), జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్ (సిపిఎం), సంజరు సింగ్ (ఆప్), మనోజ్ కుమార్ ఝా (ఆర్‌జెడి), మహువా మాంఝీ (జెఎంఎం) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవమానించడాన్ని దేశం సహించదని అన్నారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారని, కోట్లాది మంది దళితులు, అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక అని అన్నారు.

**అట్టుడికిన ఉభయ సభలు**

అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనతో పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. లోక్‌సభ ప్రారంభమైన రెండు నిమిషాలకే మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను వెంటనే గురువారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే తంతు నడిచింది. ప్రతిపక్షాల ఆందోళనతో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండానే రాజ్యసభ గురువారానికి వాయిదా పడింది. అమిత్ షాపై టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియన్ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిచ్చారు.

**అమిత్ షా.. దేశానికి క్షమాపణ చెప్పాలి : ఖర్గే**

అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. వారికి రాజ్యాంగంపై నమ్మకం లేదని, వారు మనుస్మృతి గురించి మాట్లాడుతుంటారని విమర్శించారు. అమిత్ షాకు మద్దతుగా ప్రధాని మోడీ ఆరు పోస్టులు పెట్టారని, అంత అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎవరైనా అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడితే, అలాంటి వ్యక్తిని కేబినెట్ నుంచి తొలగించాలని, కానీ వారిద్దరూ స్నేహితులు కనుక ఒకరి పాపాలకు మరొకరు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. అమిత్ షా దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను తమిళనాడు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రులు ఎంకె స్టాలిన్, మమతా బెనర్జీ, బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఖండించారు.

**నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది : అమిత్ షా**

తన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో రాజ్యాంగంపై మంగళవారం చర్చ జరుగుతున్న సమయంలో అమిత్‌షా మాట్లాడుతూ ‘అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని చెప్పడం ఫ్యాషన్‌గా మారింది. ఇన్నిసార్లు దేవుడి పేరు చెప్పివుంటే వారికి స్వర్గంలో అయినా స్థానం లభిస్తుందని’ కాంగ్రెస్‌నేతల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం కావడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అమిత్‌షా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు వ్యతిరేకమని అన్నారు. అమిత్ షాకు మద్దతుగా ప్రధాని మోడీ వరుసగా ఆరు ట్వీట్లు చేశారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలను కించపరచడానికి ఒక రాజవంశం నేతృత్వంలోని పార్టీ డర్టీ ట్రిక్స్‌కు పాల్పడుతోందంటూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

# భూ భారతితో ప్రతి ఎకరాకూ భద్రత

(మొదటి తరువాయి)

ప్రతి రైతుకూ భూధార్ కోడ్ కేటాయిస్తామని ప్రకటించారు. సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. పార్ట్-బి భూముల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికీ ఒక అధికారిని నియమిస్తామని ప్రకటించారు. వేలాది పుస్తకాలు చదివిన మేధావి తెచ్చిన ధరణి పోర్టల్లో లక్షల సమస్యలు వచ్చాయని, వేలాది మంది రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 10,900 గ్రామాల్లోని రెవెన్యూ వ్యవస్థను ఒక్క కలం పోటుతో కుప్పకూల్చారని విమర్శించారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాల దాకా వెళ్లిందని చెప్పారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టు ధరణి పరిస్థితి తయారైందని అన్నారు. గత పాలకులు తెచ్చిన ఈ లోప భూయిష్ట చట్టం వల్ల భూ యజమానికి తెలియ కుండానే చేతులు దాటి కాళ్ల కింద నేల కదిలిపోయిందని విమర్శించారు.

బుధవారం అసెంబ్లీలో భూభారతి బిల్లును సభ ముందు పెట్టారు. అందులోని కీలకాంశాలను వివరించారు. లోపభూయిష్టంగా ఆర్‌ఓఆర్ చట్టం-2020 ఉందనీ, దాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. దాని ద్వారా బాధితులు తమ సమస్యలు చెప్పుకున్నా.. పరిష్కారం చేసే మార్గం లేకుండా పోయిందన్నారు. లోపాల కారణంగా నాలుగు నెలలుగా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు. 18 లక్షలా 26వేల ఎకరాలు పార్ట్ బీలో ఉన్నాయని, ఏ కారణం చేత ఈ భూమిని పార్ట్-బీలో పెట్టారనేది తెలియడం లేదని అన్నారు. ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ చట్టాన్ని రూపొందించామని స్పష్టం చేశారు. కొత్త చట్టం రూపకల్పనకు 18 రాష్ట్రాల్లోని ఆర్వోఆర్ చట్టాలను కమిటీ అధ్యయనం చేసిందనీ, చట్టం ముసాయిదాను 45 రోజుల పాటు పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని చెప్పారు. ఎక్కడా భేషజాలకు పోకుండా మేధావులు, రెవెన్యూ నిపుణులతో పాటు హరీశ్‌రావు, వినోద్‌కుమార్, పలు రాజకీయ పార్టీల నేతలు ఇచ్చిన మంచి సలహాలను కూడా స్వీకరించామన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తిరుమలగిరి మండలాలను ఎంపిక చేసి విస్తృతస్థాయిలో చర్చలు జరిపామన్నారు. ధరణి పోర్టల్‌లోని ఏవైనా మంచి విషయాలుంటే తీసుకుంటామనీ, ఎలాంటి భేషజాలకు వెళ్లబోమన్నారు. ఇప్పటి వరకు 22,23 సార్లు డ్రాఫ్టులు మార్చి బిల్లును ప్రవేశపెడుతున్నామని తెలిపారు.

ప్రత్యేక కమిటీ 33 జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరించిందని చెప్పారు. పాసు బుక్కుల్లో ఉన్న భూములకు, పొజిషన్‌లో ఉన్న భూములకు తేడా కనుక్కోవడానికి చట్టంలో నిబంధనలు రూపొందించా మన్నారు. గ్రామ కంఠం, ఆబాదీ భూములకు పరిష్కారాలు ఈ కొత్త చట్టంలో ఉన్నాయ న్నారు. పొజిషన్‌కు, పాసుబుక్కులో ఉన్న భూ విస్తీర్ణ వ్యత్యాసాలను సరిచేసేందుకు సర్వే నిర్వహిస్తామన్నారు. మ్యుటేషన్‌పై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో ఆధ్వర్యంలో అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వారసత్వ ఆస్తుల అభ్యంతరాలపై అప్పిలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. క్రాస్ చెక్ చేసి మ్యూటేషన్ చేసే అధికారం ఆర్డీవోకి కొత్త చట్టంలో కల్పిస్తుందన్నారు. సభ్యుల నుంచి మంచి సూచనలు వస్తే ఈ బిల్లులో చేర్చడానికి తమకు ఎలాంటి బేషజాలు లేవని స్పష్టం చేశారు. ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు.

ఆర్డీఓ, కలెక్టర్ అప్పీల్ అథారిటీగా ఉంటారన్నారు. ఆ తర్వాత అప్పీల్ చేసుకోవడానికి ఒక ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ దేశంలో భూ సంస్కరణలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. సాదా బైనామాల కింద 9.24 లక్షల దరఖాస్తులొచ్చాయనీ, వాటికింద అభ్యంతరాలు ఏవైనా ఉంటే తెలుపుకునే అవకాశం చట్టంలో కల్పించామని వివరించారు. ప్రతి ఏడాదీ జమా బందీ కార్యక్రమం నిర్వహించేలా చట్టంలో పొందుపరిచామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునేలా భూభారతి చట్టాన్ని రూపొందించినట్టు మంత్రి చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్‌ను ప్రభుత్వం ఈ చట్టంలో పొందుపర్చిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని తారుమారు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకునేలా నిబంధనలు పొందుపర్చామని వివరిం చారు. భూభారతితో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతా భావానికి గురి కావాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు.

# నివాసమున్న గృహాలను హైడ్రా కూల్చదు

(మొదటి తరువాయి)

ఉంటే మాత్రం కూల్చేస్తామని హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ స్పష్టం చేశారు. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇలాంటి సంస్థ దేశంలోనే మొట్ట మొదటిదని చెప్పారు. బుధవారం హైడ్రా ప్రధాన కార్యాయంలో ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలిక ప్రయోజనాలను, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు ఈ ఏడాది జులై నాటికి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే కూల్చబోమన్నారు. అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం (ఉదాహరణకు ఎన్ కన్వెన్షన్) ఎప్పుడూ కట్టినా ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చేస్తామన్నారు. గతంలో అనుమతులు ఇచ్చి, తరువాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమ కట్టడాలే అవుతాయని, అవి నివాసాలు అయినా సరేనని, జులై తరువాత నిర్మాణం జరుగుతుంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చుతామని చెప్పారు. అనుమతులు ఇచ్చిన అధికారులను కూడా బాధ్యులను చేస్తామన్నారు. కత్వా చెరువు, మల్లంపేటలో, అమీన్‌పూర్‌లో కూల్చివేతలు ఈ కేటగిరీలోకి వస్తాయని స్పష్టం చేశారు. పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, అలాంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలేనని చెప్పారు.

# కోర్టు తలుపులు తెరిచే వుంటాయి

(మొదటి తరువాయి)

నేరుగా రావచ్చని లేదా వారి ప్రతినిధులను పంపవచ్చని బుధవారం తెలిపింది. ఇందులో ఇమిడివున్న అన్ని పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూనే సమస్యలను కోర్టు పరిశీలిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది. ఖానౌరి సరిహద్దు వద్ద నిరవధిక నిరశన జరుపుతున్న రైతు నేత జగ్‌జిత్‌సింగ్ దలెవాల్‌తో వరుసగా చర్చలు జరుపుతున్నామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. గత 20 రోజులుగా నిరవధిక దీక్ష జరుపుతున్న దలెవాల్ ఆరోగ్య పరిస్థితిపై సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. అవసరమైన వైద్య సాయం అందజేయాల్సిందిగా పంజాబ్ ప్రభుత్వాన్ని కోరింది. తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీతో చర్చలు జరిపేందుకు రైతులు నిరాకరిస్తున్నారని పేర్కొంది. దీనిపై తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# జమిలి బిల్లుపై 31 మందితో జెపిసి

(మొదటి తరువాయి)

చట్టాలను సవరిస్తూ ఈ బిల్లు తీసుకొచ్చారు. ఈ కమిటీలో కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, నూతనంగా ఎన్నికైన ప్రియాంకగాంధీసహా 21 మంది లోక్‌సభ సభ్యులకు, మరో 10 మంది రాజ్యసభ సభ్యులకు స్థానం కల్పించారు. లోక్‌సభ నుంచి కమిటీలో ఉండబోయే 21 మంది సభ్యులలో 10 మంది బిజెపికి చెందిన వారు, ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, శివసేన (షిండే), ఆర్‌ఎల్‌డిలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు, ఎన్‌సిపి, టిఎంసి, డిఎంకె, ఎన్‌సిపికి చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. బిజెపి నుంచి పిపి చౌదరి, సిఎం రమేష్, బాన్సూరి స్వరాజ్, పురుషోత్తం రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాళ్ రామ్, భర్తృహరి మహతాబ్, సంబిత్ పాత్ర, అనిల్ బలుని, విష్ణు దత్ శర్మ ఉన్నారు. జిఎం హరీష్ బాలయోగి (టిడిపి), శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే (శివసేన షిండే), చందన్ చౌహాన్ (ఆర్‌ఎల్‌డి), వల్లభనేని బాలశౌరి (జనసేన) ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖదేయో భగత్ ఉన్నారు. ధర్మేంద్ర యాదవ్ (ఎస్‌పి), కల్యాణ్ బెనర్జీ (టిఎంసి), టిఎం సెల్వగణపతి (డిఎంకె), సుప్రియా సూలే (ఎన్‌సిపి) ఉన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉండబోయే మరో పది మంది పేర్లను రాజ్యసభలో ప్రకటించనున్నారు.

# మీరు పన్నులేస్తే మేమూ వేస్తాం..

(మొదటి తరువాయి)

చేశారు. తాము కూడా ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అలాగే ఎక్కువ పన్నులు వసూలు చేస్తామని ఆయన విలేకరులతో అన్నారు. ‘వారు మా మీద పన్నులు వేస్తే అంతే మొత్తంలో మేమూ వారిపై పన్నులు విధిస్తాం. మేము పన్నులు వేస్తే వారూ వేస్తారు. అన్ని సందర్భాలలోనూ వారు మాపై పన్నులు వేస్తున్నారు. మేమేమో వారిపై వేయడం లేదు’ అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు పిటిఐ వార్తా సంస్థ తెలిపింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన భారత్, బ్రెజిల్ దేశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని అమెరికా వస్తువులపై ఈ రెండు దేశాలతో పాటు మరికొన్ని దేశాలు కూడా అధిక పన్నులు వసూలు చేస్తున్నాయని ట్రంప్ చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ వంద శాతం పన్ను వేస్తే అమెరికా కూడా ప్రతిగా అంతే వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ‘భారత్ మాపై వంద శాతం పన్ను వేస్తే మేము ఏమీ వేయకూడదా? మీకు తెలుసు. వారు మాకు ఓ సైకిల్ పంపితే మేము కూడా సైకిల్ పంపుతాం’ అని అన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్‌తో అసెంబ్లీ హీట్

(మొదటి తరువాయి)

సభను హీటెక్కించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వారిస్తున్నా తగ్గేదే లేదన్నట్టు కోమటిరెడ్డి మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దు అన్నా.. హరీశ్‌రావు, కోమటిరెడ్డిలిద్దరూ మాటకు మాట అనుకుంటూ అనవసర చర్చకు దారితీశారు. అభ్యంతరకర వ్యాఖ్యలు చేసుకున్నారు. చివరకు వారిద్దరికీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ సర్దిచెప్పారు. ‘సభను సజావుగా సాగేలా చూడండి. ఇద్దరు సభ్యులు చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు. పలు రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని సభలో సభ్యులు మదన్‌మోహన్‌రావు, పాల్వాయి హరీశ్‌బాబు, ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమాధానమిస్తూ పదేండ్ల కాలంలో తెలంగాణలో రోడ్ల విధ్వంసం జరిగిందన్నారు. కనీసం గుంతలను కూడా పూడ్చలేదని విమర్శించారు. ఉప్పల్-ఘట్‌కేసర్ రోడ్డు ఏడేండ్లుగా పూర్తిగాక ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

# ఆలయాల నిర్మాణానికి అందరూ ముందుకు రావాలి





**-సనాతన ధర్మాన్ని కాపాడాలి**

**-నమః శివాయ... ఆదర్శచార్యులు..**

**కేసముద్రం డిసెంబర్ 18( తరంగాలు)**
కేసముద్రం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మరియు శివాలయం మరియు సరస్వతి దేవి దేవాలయాల నిర్మాణానికి గాను చందాలు వసూలు చేయడం జరుగుతున్నది చందాలో భాగంగా ఆరెందుల నమః శ్శివాయ.. వారి యొక్క తండ్రి జ్ఞాపకార్థం కీర్తిశేషులు. వీరభద్రా చారి జ్ఞాపకార్థం ఈ మూడు దేవాలయాల నిర్మాణానికి గాను ఆలయ నిర్మాణానికి మరియు అనంతరం నీటి వసతులు కల్పించాలని మంచి సంకల్పంతో బోరు వేయిస్తానని చందా బుక్ ద్వారా హామీ ఇవ్వడం జరిగింది.చందా బుక్ లో రాయడం జరిగింది. అలాగే వారితో పాటు విలేజ్ పురోహితులు కందాలపు ఆదర్శ చార్యులు తండ్రి శ్రీనివాసచార్యులు వీరు ఆలయ నిర్మాణానికి 2500వేల రూపాయలు ఆలయాల నిర్మాణానికి విరాళం ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు ఇరువురు మాట్లాడుతూ ఆలయ నిర్మాణాలకు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని మన సానా తన ధర్మాన్ని కాపాడుకోవాలని ఇది మన మన గుడి మన ఊరు గుడి అని అందరూ భావించాలని అలా అనుకున్నప్పుడే ఏదైనా సాధ్యం అవుతుందని ఈ గుడి నిర్మాణానికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఇంకా మునుమందు ఆలయ నిర్మాణానికి ఎంతో తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆలయాల నిర్మాణానికి సహకారాలు అందిస్తున్న వారికి వారి కుటుంబ సభ్యులకు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఆ కుటుంబానికి ఉండాలని అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు సిరిసంపదల అనుగ్రహం వారికి లభించాలని విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

# నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి






**-అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి**

**-సిఎంఆర్ రైస్(వానాకాలం)యాసంగి 2023-24) డెలివరీపై సమీక్ష**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని మిల్లర్లు,రెవిన్యూ, సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ (వానాకాలం, యాసంగి 2023-24) డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలో 2023-24 వానాకాలం పంట కింద 80 వేల 903 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీకు గాను 69 వేల 592 మెట్రిక్ టన్నుల రైస్,యాసంగి పంటకు సంబంధించి 14 వేల 757 మెట్రిక్ టన్నుల ధాన్యం డెలివరీకు గాను 7 వేల 743 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ చేయడం జరిగిందని,వానాకాలం,యాసంగి కలిపి జిల్లాలోని రైస్ మిల్లర్లు మరో 18 వేల 324 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలీవరి చేయాల్సి ఉందని,వీటిని ప్రభుత్వ నిర్ధేశిత గడువులోగా అందించాలని అన్నారు.నాణ్యత లేని ధాన్యం ఉంటే రైస్ మిల్లులు తీసుకోవద్దని,అంతే తప్ప ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని అన్నారు.ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన రైస్ పండుతుందని అన్నారు. ధాన్యం తూర్పార పట్టాల్సిన అవసరం ఉంటే తప్పనిసరిగా చేస్తామని, తూర్పార పట్టకుండా రైస్ మిల్లులకు ధాన్యం తరలిస్తున్న కొనుగోలు కేంద్రాల వివరాలు అందించాలని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.ధాన్యం రవాణా సంబంధించి ఏ వాహనాలు ఏ సెంటర్ కు, రైస్ మిల్లులకు అలాట్ చేస్తున్నామో పక్కా సమాచారం ఉండాలని, రైస్ మిల్లర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి,రవాణా కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేస్తూ రవాణా ఇబ్బంది కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత,మిల్లర్లు,డిప్యూటీ తహసీల్దార్లు,ఆర్.ఐలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తరుణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షీల్డ్ లు అందచేత

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు18 (తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుర్రం తరుణ్ కుమార్ 6 వర్ధంతి సందర్భంగా పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను షీల్డ్ లను తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నరసింహ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తరుణ్ జ్ఞాపకార్థం వారు భోజనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యువకులు కానీ, తల్లిదండ్రులుగాని బైకు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయవలసిందిగా కోరారు. పాఠశాలలో బీధ విద్యార్థులకు మంచిగా చదువుకునే విద్యార్థులకు డిగ్రీ వరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందిస్తానని అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ స్పోర్ట్స్ డ్రెస్ ఇస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ జడ్పీటీసీ నరేంద్రగుప్త మరియు



మాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు షూస్ ఇప్పించడానికి 15000 రూపాయలు నగదు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా ఆత్మకూరు(ఎం)ఎంపిడిఓ జె రాములు నాయక్, మండల సూపరిండెంట్ లోకేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేంద్ర గుప్తా,మాజీ ఎంపిటిసి సోలిపురి మల్లారెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ తండా నరసింహ గౌడ్ , మాజీ వార్డు సభ్యులు పెద్దగాని వెంకన్న , సోలిపురం నరసింహారెడ్డి మరియు తరుణ్ ఫౌండేషన్ సభ్యులు వాసము రాము, నరేంద్ర చారి, జి సతీష్, బచ్చు రమేష్, పడాల కీర్తిక వెంకటేష్, శరత్ పూజ,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హమాలి రేట్లు పెంచాలి...

**బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు**



**నర్సంపేట డిసెంబర్ 18 తరంగాలు:**
పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలీరెట్లు పెంచాలని బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. బుధవారం మార్కెట్ ఖరీదు ఫర్టిలైజర్ యూనియన్ ఐరన్ అండ్ మర్చంట్ యూనియన్ అధ్యక్షుడు వంగేటి గోవర్ధన్, దోమకుంట్ల సురేష్ మరియు బూర అశోక్ లకు బిఆర్టియు మరియు ఎఐటియుసి అనుబంధం హమాలీ సంఘాల ఆధ్వర్యంలో నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోనె యువరాజు, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు గుంపెల్లి మునీశ్వర్ లు మాట్లాడుతూ ప్రతీ రెండు సంవత్సరాలకు నూతన రేట్ల ఒప్పందం ఉంటుందని డిసెంబర్ 21 తో ఆ గడవు పూర్తవుతుంది కావున నూతన రేట్ల అగ్రిమెంట్ చేసుకోవడానికి కార్మిక సంఘాలతో చర్చలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గుండె వేయనా కొమురయ్య హమాలీ పెద్దమనుషులు ఎడ్ల నాగులు, యారా చంద్రమౌళి, వడిచెర్ల శ్రీనివాస్, గాండ్ల రాములు, రమేష్ మరియు ఎలేందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మెరుగైన విద్యుత్ కోసం చర్యలు



**నర్సంపేట డిసెంబర్ 18 తరంగాలు:**
నర్సంపేట పట్టణంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ ను అందించేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో చర్యలు చేపడుతున్నట్లు టిపిసిసి సభ్యుడు పెండెం రామానంద్ తెలిపారు. పట్టణంలోని ద్వారక పేట రోడ్డులో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల పరిధిలో నూతన ట్రాన్స్ ఫారం మరియు 10 స్తంభాలు ఏర్పాటు చేయడం కోసం విద్యుత్ అధికారులు విజయభాస్కర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని ప్రజలకు మెరుగైన విద్యుత్ కోసం అవసరం ఉన్నచోట స్తంభాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులంటూ..ఫోన్ కాల్స్ నమ్మొద్దు.

**ఎస్ఐ మురళీధర్ రాజ్**



**కేసముద్రం,డిసెంబర్ 18, (తరంగాలు )**
సైబర్ నేరాలు,అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్,తెలిపారు. కేసముద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు .ఇటీవల మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మరియు గూడూరు మండల కేంద్రల్లో సైబర్ నేరగాళ్ళ ఘరానా మోసాలు బయటపడ్డాయనీ తెలిపారు. ఏఎస్ఐ నీ అంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేసుకున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ ని మాట్లాడుతున్నానని మాటలు కలిపి,ఎస్సై కూతురు హాస్పటల్ లో ఉందని,ఆరోగ్యం బాగాలేదని ట్రీట్మెంట్ కు డబ్బులు కావాలని,క్యాష్ ఇస్తానని ఫోన్ పే చేయాలని కోరిన సైబర్ నేరగాళ్ళు కొద్దిసేపటి తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలిసి పోలీసులను ఆశ్రయించిన సంఘటన జరిగాయని తెలిపారు.కావున ప్రజలు ఎవరు కూడా పోలీసులని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే పంపి మోసపోవద్దని,సైబర్ నేరస్థుల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు.ఎవరైనా ఈ విధంగా ఫోన్ చేసినట్లయితే వెంటనే 1930 ఫోన్ చేయాలని తెలిపారు.

# వరి కొయ్యలను కాల్చకుండా భూసారాన్ని పరిరక్షించుకుందాం





**-వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి**

**-వరి కొయ్యలను, పత్తి కట్టెను కాల్చడం ద్వారా జరిగే నష్టాలపై రైతులకు అవగాహన**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

వరి కొయ్యలను,పత్తి కట్టెను పొలాలు,చేనులలో కాల్చడం వలన భూసారాన్ని కోల్పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం,మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి అన్నారు.వీవీ పాలెం క్లస్టర్ లో బుధవారం వరి కొయ్యలను,పత్తి కట్టెను పొలాలలో కాల్చడం వల్ల జరుగు అనర్థాలపై రైతులకు వివరించారు.ఈ సందర్భంగా శిరిణ్మయి మాట్లాడుతూ.. .వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటల్లో వరి, పత్తి ప్రధానమైనవి అన్నారు. సాగు చేసే పంటల్లో సుమారు 80-90 శాతం పంట వ్యర్థాలు అవశేషాలు వరి, పత్తి నుండి ఉత్పత్తి అవుతున్నాయి. సుమారుగా ఒక హెక్టార్లో పండించిన వరి నుండి 6-7.5 టన్నులు, పత్తి నుండి 2-3 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. పంటలు కోసిన 30-40% వరి కొయ్యలను, 90-95% పత్తి మోళ్లను కాల్చడం జరుగుతుందన్నారు."పంట అవశేషాలను తగలబెట్టడం వలన జరిగే నష్టాలు"ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్,199 కిలోల బూడిద,2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందన్నారు.మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం జరుగుతుందన్నారు. మండే అవశేషాల నుండి వచ్చే వేడి నేల ఉష్ణోగ్రతను పెంచి నేలలో ఉండే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు మరణిస్తాయన్నారు. గ్రీన్ హౌస్ వాయువులు,ఇతర విష వాయువులు విడుదలైన వాతావరణంలో మార్పులు జరగటం అవుతుందన్నారు.పంట అవశేషాలను కాల్చకుండా పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి. స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్నాలన్నారు .వరిగడ్డిని తొందరగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్పేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంటను వేసుకోవచ్చన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని,పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలని,తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లడం ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చున్నారు.ఒక హెక్టారు పత్తి పంట నుండి సుమారుగా 2 టన్నుల అవశేషాలు ఉత్పత్తి అయితే,కాల్చడం వలన 12.4 - 20 కిలోల నత్రజని, 1.6 కిలోల భాస్వరం, 12.2-13.6 కిలోల పొటాష్ భూమికి అందకుండా వృదా అవుతుంది గనుక ప్రత్తి మోళ్లను రోటవేటర్ లేదా షెడ్డర్ తో భూమిల్లో కలియదున్నాలన్నారు.ఈ విధంగా ఎంతో విలువైన పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి,ఎరువుల మోతాదును తగ్గించుకొని,ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని ఏఈఓ శిరిణ్మయి రైతు సోదరులకు వివరించారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్



పాలేరు ఆర్సీ .18డిసెంబర్(తరంగాలు ).

తిరుమలాయపాలేం మండల పరిధిలోని అజ్మీరా తండా లోనీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్. అయ్యప్ప స్వామీ ఆశీస్సులు గ్రామ ప్రజలపై అయ్యప్ప స్వామిల కుటుంబ సభ్యులపై ఉండాలని , అయ్యప్ప స్వామి భక్తులు,గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలనీ స్వామీ వారినీ కోరుకుంటున్నాననీ అయ్యప్ప స్వాములు తమ ఇరుముడి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బోడ రాందాస్ నాయక్, బోడ చందులాల్ నాయక్, బోడ నవీన్ నాయక్, బోడా బాబు, బుక్యా రాందాస్, బోడ వీరన్న , వాసు ,సురేష్ వెంకన్న, నరేష్ ,మోహన్,రాము తదితరులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాలుగా చేయని అభివృద్ధి..

**-తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంచర్ల జీవన్ రెడ్డి**




పాలేరు ఆర్సీ . 18డిసెంబర్ (తరంగాలు).

జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవల మంజూరైన 40 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణ పనులను కేవలం 12 రోజులలోనే పూర్తి చేసి చూపిన దమ్మున్న నాయకుడు కంచర్ల జీవన్ రెడ్డి . శ్రీ లితెలంగాణ రాష్ట్రం రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో రానున్న రోజుల్లో జీవన్ రెడ్డి నాయకత్వంలో జుజ్జులరావుపేట పేట గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని... అదేవిధంగా జీవన్ రెడ్డి గ్రామ ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటూ మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము..

## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న


**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ..**



పాలేరు ఆర్సీ.18డిసెంబర్ (తరంగాలు).

ఖమ్మం జిల్లా,శ్రీనివాస్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో ఈ రోజు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి . వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ సి హెచ్.చంద్రశేఖర్ (చందు) స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్. రూరల్ మండల నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, కొక్కూ రాజు,సత్తార్, తదితరులు పాల్గొన్నారు ...

## మృతదేహం లభ్యం..



పాలేరు ఆర్సీ 18డిసెంబర్ (తరంగాలు )

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం నాయికన్ గూడెం సాగర్ కాలువలో ప్రమాదవశాత్తుపడి గత రెండు రోజుల క్రితం గల్లంతైన పెండ్యాల కు చెందిన ఇబ్రహీం మృతదేహం పాలేరు జలాశయంలో బుధవారం లభ్యమయింది.

## సిపిఎం పార్టీ మాపై పెట్టిన సస్పెన్స్ ను ఎత్తివేయాలి

**-ముక్కెర రామస్వామి,మాలోత్ సాగర్**

వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,(తరంగాలు)

బుధవారం రోజు హంటర్ రోడ్ లో శ్రీ కన్వెన్షన్ హాల్లో గణిపాక ఓదెల అధ్యక్షతన మీడియా సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ముక్కెర రామస్వామి,మాలోత్ సాగర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో కుటుంబాలను వదులుకొని పార్టీ సర్వసం అనుకొని పనిచేసినమన్నారు. చెప్పుడు మాటలతో సరైన ఆధారాలు చూపలేక మమ్ములను పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పాల్పడుతున్నారని ఆర్థిక ఆరోపణలు ఉన్నాయని కక్షపూరితంగా అణగదొక్కె ధోరనితో గత రెండు సంవత్సరాలు నుండి పార్టీలో అంతర్గత విషయాలు ప్రశ్నించినందుకు కక్షపూర్వకంగా నోటీసులు ఇవ్వకుండా 1612.2024న పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య వారిని పార్టీ నుంచి బహిష్కరించారు. ప్రజలు ఇచ్చిన75 లక్షల రూపాయలు ప్రజా ఉద్యమాలకు ఖర్చు పెట్టకుండా వారి సొంత ప్రయోజనాలకు ఖర్చుపెట్టిన అని అడిగినందుకు



జి.నాగయ్య మమ్ములను ఇబ్బందులకు గురి చేశారు వారు పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి పార్టీని నమ్ముకొని వచ్చినందుకు పార్టీ మమ్మల్ని ఆగం చేసింది అని అన్నారు. పార్టీలో ఏమి పని చేయకుండా బ్లాక్ మెయిల్ చేస్తూ కాంట్రాక్టర్ చేసుకునే వాళ్లకు ప్రాధాన్యత ఇస్తూ కష్టపడి పనిచేసే మమ్మల్ని హేళన చేస్తూ చిన్నచూపు చూస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి దాపరించిందన్నారు. ఈ ప్రెస్ మీట్ పార్టీకి వ్యతిరేకంగా పెట్టింది కాదు వ్యక్తులు కక్ష పూర్వకంగా లేనిపోని ఆరోపణలు తమ పై మోపినందుకు మేము సమాధానం చెప్పుకోవడం కోసం ఈ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. ఇప్పటికైనా పార్టీ రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం పునరాలోచించి తమ పై సస్పెన్షన్ ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యూష, జ్యోతి దాసు,రత్నము మాధవి, ఎండి మైరునిస,మార్గం లావణ్య, రఘుపతి, రాఘవరెడ్డి యాకమ్మ,యాదగిరి,మద్దూర్ శ్యాము, రవీందర్, సదానందం, ఉసిల శ్రీను,కొమ్ము లావణ్య స్వప్న రాజ్ కుమార్,యాకుబ్ దామర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక

పర్వతగిరి,18డిసెంబర్,తరంగాలు:

సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బీజేపీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికను చేపట్టారు.పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలోని 241,242,244 బూత్ లకు పర్వతగిరి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.బూత్ అధ్యక్షులుగా వక్కల రాజు,తౌర్రి లక్ష్మణ్ యాదవ్, భూక్య పరమేష్ ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన వీరిని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు,వర్ధన్నపేట మండల సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ పట్టాపురం ఏకాంతం గౌడ్,పర్వతగిరి మండల సంస్తాగత ఎన్నికల ఇంచార్జ్ సాంబయ్య యాదవ్ సన్మానించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ భారతదేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేసుకుంటూ దేశ ప్రజల మన్నన పొంది మూడవసారి ప్రభుత్వాన్ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.దేశంలో శాంతి, సమానత్వం,యువత



రాజకీయాల్లోకి రావాలన్నా ఇవాళ దేశంలో బీజేపీ ఒకటే కనపడుతుందన్నారు. పారిశ్రామిక రంగంలో,సాంకేతిక రంగాల్లో కానీ, ప్రపంచ దేశాలలో శాంతి నెలకొల్పే విధంగా మోదీ పరిపాలన కొనసాగుతుందని తెలిపారు.అందుకే ప్రతి గ్రామంలో యువకులు, కార్మికులు,రైతులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలో తమ నాయకత్వాన్ని నిరూపించుకోవడం కోసం పనిచేస్తున్నారని అన్నారు.



# బీజేపీతో దేశం ముక్కలు







**-రాజ్యాంగాన్ని బలహీన పరిచి విధ్వంసం చేసే కుట్ర**
**-మతతత్వ హిందూత్వ రాజ్యాంగాన్ని తేవాలనే యత్నం**
**-కార్పొరేట్ శక్తుల కోసం లేబర్ కోడ్ లు, నల్ల చట్టాలు**
**-ఒకే ఎన్నికతో ఏకపార్టీ పాలన.. ప్రజాస్వామ్య విరుద్ధం**
**-రాష్ట్రంలో ప్రజాపాలనంటూనే నిర్బంధాలు**
**-తిట్ల దండకం తప్ప ప్రజా సమస్యల మాటెత్తట్లేదు**
**-సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**
**-భారీ ప్రదర్శనతో ఎరుపెక్కిన సత్తుపల్లి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : సత్తుపల్లి :**
బీజేపీ దేశాన్ని ముక్కలు చేసే శక్తి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరిచి విధ్వంసం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల కోసమే నాలుగు లేబర్ కోడ్ లు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ మోరంపూడి పుల్లారావు నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు ప్రసంగించారు. దేశ సమైక్యతకు బీజేపీ ముప్పు పరిణమించింది అన్నారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ఏక పార్టీ పాలన వస్తుందని, దేశ రాష్ట్రాల్లో ఒకే పార్టీ.. అదీ బీజేపీ మాత్రమే ఉండేలా కుట్ర చేస్తుందని చెప్పారు. ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే విధానాలను బీజేపీ తీసుకొస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచి ధ్వంసం చేసే కుట్రలకు పూనుకుంటోందని తెలిపారు. మతతత్వ, హిందుత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నం కొనసాగుతోందని తెలిపారు. ప్రజాస్వామిక, లౌకిక, సామాజిక, సమైక్య, సోషలిస్టు విధానాలపై దాడులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులు దోచుకోవడానికి వీలుగా నాలుగు లేబర్ కోడ్ ల తో పాటు మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని తెలిపారు. రైతాంగం గిట్టుబాటు ధర చట్టానికి ముందుకు రాని బీజేపీ... రైతాంగ కౌన్సిల్ ద్వారా తిరిగి నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జీఎస్టీ తరహాలో నల్ల చట్టాలు భారం కాబోతున్నాయని, పంట ధర నిర్ణయం రైతాంగం చేతుల్లో లేకుండా పోతుందని హెచ్చరించారు. పనికి ఆహార పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర సాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కులు హరించేందుకు



ప్రయత్నిస్తోందన్నారు. భారతీయులను మతాల ఆధారంగా విభజించే కుట్ర బీజేపీ చేస్తోందన్నారు. ఈ దేశంలో ఉండాలంటే హిందువు లేదా హిందువుకు విధేయుడై ఉండాలనే విధానాన్ని ముందుకు తీసుకొస్తోందని తెలిపారు. దేశభక్తి, దేశ సమైక్యతకు కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా ముప్పు తలెత్తనుందని హెచ్చరించారు. ప్రార్థన మందిరాల పరిరక్షణ చట్టం ను కాదని మసీదులను కూలగొట్టి దేవాలయాలను నిర్మించే సంస్కృతి ముందుకు వస్తోందని తెలిపారు. మైనార్టీ, దళితులపై కక్ష తీర్చుకునే పనికి పూనుకుంటోందన్నారు. యువతకు విద్యా, ఉద్యోగం, వృద్ధులకు పెన్షన్ హక్కులు ఉండాలని కోరారు. రాష్ట్రాలకు జాతీయ ఆదాయంలో 50 శాతం వాటా ఉండాలన్నారు. తిట్లపైనే దృష్టి... ప్రజా సమస్యలపై లేదు తమ్మినేని వీరభద్రంరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పరస్పరం తిట్టుకోవడం తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజాస్వామ్యం పేర ఏడో గ్యారెంటీ ఇచ్చిన సీఎం నిర్బంధాలను యథాతథంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ తరహా లోని ఇప్పుడు కూడా మంత్రులు, ముఖ్యమంత్రి పర్యటన ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీల నేతలను అరెస్టు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. లగచర్ల విషయంలో సీపీఐ (ఎం) బృందం హెచ్చరిక నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కు తగ్గినట్లు చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ తో సమస్యలను పక్కదోవ పట్టించే చర్యలు కొనసాగుతున్నాయి తప్ప.. పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ. 15,000 ఇస్తామన్న ప్రభుత్వం ఉన్న రూ.10 వేలను కూడా ఇవ్వటం మానేసిందన్నారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే విషాన్ని నియంత్రించకుండా మూసీ ప్రక్షాళన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రేవంత్ ను కేసీఆర్, కేసీఆర్ ను రేవంత్ లేకుండా చేస్తే అభ్యంతరం లేదు కానీ ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేస్తే జనం సహించబోరన్నారు. ఏడాది పాలనలో హామీలు అమలు చేయక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, వాగ్దానాలు చేసేటప్పుడు రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న విషయం తెలియదా? అని సీఎంను తమ్మినేని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చించేందుకు ప్రతిపక్షాలను పిలిచి మాట్లాడిన సీఎంకు గ్రూప్-1, మూసీ, హైడ్రా వంటి కీలక అంశాలను ఎలా వదిలేస్తారని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల బలం సీట్లలో లేదు గుండె ధైర్యం లో ఉందన్నారు. లగచర్లలో ఫార్మాసిటీ రద్దు సీపీఐ (ఎం) పర్యటన ద్వారా సాధించామన్నారు. పదవి నీడ లాంటిది.. మళ్లీ ఎర్రజెండాకు మంచి రోజులు రానున్నాయని,శ్రీలంక ఉదంతాన్ని వివరించారు. మూడు వారిన వృక్షాలు, ఆకురాల్చిన చెట్లు చిగుర్లు తొడిగిన మాదిరిగానే కమ్యూనిస్టులు మళ్ళీ పుష్పిస్తారనే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబు పిలుపునిచ్చారు. సత్తుపల్లి అరుణవర్ణం మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న రావి వీర వెంకయ్య భవనం పార్టీ డివిజన్ కార్యాలయం నుంచి నిర్వహించిన ప్రదర్శనతో సత్తుపల్లి అరుణ వర్ణ శోభితంగా మారింది.600 మందికి పైగా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఎరుపు రంగు దుస్తులతో నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. కోలాట నృత్యాలు, డప్పుల దరువుతో సాగిన ర్యాలీ అగ్రభాగాన తమ్మినేని, రాఘవులు,సాయిబాబు,బి. వెంకట్,పాలడుగు భాస్కర్, నున్నా నాగేశ్వరరావు, సోమయ్య, బుగ్గవీటి సరళ తదితరులు ముందు నడిచారు. బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సిద్ధారం రోడ్ లోనే లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) జెండాను పార్టీ సత్తుపల్లి డివిజన్ మాజీ కార్యదర్శి తాత భాస్కరరావు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల కాలంలో మృతి చెందిన అమరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేశారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.సభ ప్రారంభానికి ముందు పార్టీ జిల్లా కార్యవర్గాన్ని రద్దు కోరుతూ నున్నా నాగేశ్వరరావు ఓటింగ్ నిర్వహించారు. వక్తలు, వివిధ కమిటీల బాధ్యులను వేదిక మీదికి ఆహ్వానించారు. పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సహా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తదితరులకు అమరులకు నివాళులు అర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా.. ప్రతినిధులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాయుడు వెంకటేశ్వరరావు స్వాగత ఉపన్యాసం చేశారు. రాష్ట్ర పరిశీలకుల ప్రసంగాల అనంతరం నున్నా నాగేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సభలో పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శివర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, మూడ్ శోభన్, పి.నాగరాజు, జిల్లా నాయకులు వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మోరంపూడి పాండురంగారావు, చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఎన్టీఆర్ అభిమానుల నిరసన

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
డిసెంబర్ 17న జరిగిన అసెంబ్లీ ఆవరణంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎన్టీఆర్ ఘాటును తొలగించి అసెంబ్లీ సముదాయాలు కట్టాలి అనే వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఖమ్మం జిల్లాలోని ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘనంగా ఎన్టీఆర్కు నివాళులర్పించరు.ఎన్టీఆర్ అభిమాన నాయకులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీని కట్టాలని అన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాని కేతినేని హరీష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక యుగ పురుషుడని పేదవారి పెన్నిధి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువచేస్తూ ప్రజలకు గుండెల్లోచిరస్థాహేగా నిలిచిన ఉన్న నాయకుడని



అంతేకాకుండా కూడు,గుడ్డ,నీడ కోసం ప్రజల్లో అనునిత్యం ఉంటూ ప్రజల గుండెల్లో నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని మండిపడ్డారు. తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గే నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడు కాదు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత శిఖరం అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు మందవరపు సుధాకర్, మీగడ రామారావు, మోతవరపు సుధాకర్,చింత నిప్పు నాగేశ్వరరావు అన్నేటి పృథ్వి కూచిపూడి జై,నల్లగండ్ల లక్ష్మణ్ బోడిపూడి రవి, చల్లగుండ్ల రమేష్,తాళ్లూరి నారాయణరావు, నర్రాపునేని శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వరస దొంగతనాలకు పాల్పడుతున్నా

**-దొంగల ముఠా అరెస్ట్**

**పాలేరు ఆర్సీ.18డిసెంబర్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండల పరిధిలో జరిగిన ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలకు పాల్పడిన ముఠాను చాకచక్యంగా పట్టుకున్న తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్. విలేకరుల సమావేశంలో.ఆదివారం రోజున తిరుమలాయపాలెం సమీపంలో గల హెపి పెట్రోల్ బంక్ ప్రక్కన గల ఎయిర్సెల్ టవర్ ట్రాన్స్ఫారం ను పగలగొట్టి వాటిలో వుండే పాత ఇనుము మరియు కాపర్ ను దొంగిలించుటకు ప్రయత్నించి విఫలమై, ఆటోలో పారిపోయిన వారిని సీసీ పుటేజి ద్వారా క్లూ సంపాదించి ఆటో డ్రైవర్ ను మరియు వరంగల్ శివ నగర్ కు చెందిన నలుగురు మహిళలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారిని విచారించగా. వారి పేర్లు 1) చిరుపాటి సాలమ్మ w/o దాసు 2) చిరుపాటి ఎల్లమ్మ w/o రాములు 3) తూరుపాటి లక్ష్మి w/o వెంకటయ్య 4) తూరుపాటి సునీత w/o రాజు వీరందరూ వరంగల్ శివనగర్ కు చెందినవారు కాగా మరియు వీరితోపాటు ఆటో డ్రైవర్ 5) సరికిటి ఎల్లాస్వామి S/o రాజయ్య వరంగల్ లేబర్ కాలనీకి చెందినవాడుగా తెలిపినారు. వీరు గతంలో కూడా తిరుమలాయపాలెం మండలంలో రెండు , కూసుమంచి మండలంలో ఒకటి ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోవడం జరిగింది. ఇక్కడ దొంగిలించిన సొత్తుని వరంగల్ లో అమ్ముకొని సొమ్ము చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసులో ఈరోజు వీరందరినీ అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచడం జరిగింది.

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో విద్యార్థులచే సంస్కృతిక ప్రదర్శనలు




**కేసముద్రం, డిసెంబర్ 18, (తరంగాలు)**




మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో బుధవారం విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషాధారణలతో చేసిన నృత్యాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూచిపూడి, భరతనాట్యం లాంటి నృత్యాలతో పాటు సినీ, జానపద నృత్యాలు వేయడం జరిగింది. విద్యార్థులచే చేసిన చిన్నచిన్న లఘు నాటికలు ఎంతగానో ఆకట్టుకున్నాయి . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కళా ప్రదర్శనలపై అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# వైరా రింగ్ రోడ్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**-గురుకుల హాస్టల్ విద్యార్థిని మృతి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



రఘునాధపాలెం మండలం కోయచిలుక గ్రామానికి చెందిన చెరుకూరి హర్ష శ్రీ (13) వైరా గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. తండ్రి చెరుకూరి వీరబాబు 17 తారీఖు నాడు ఇరుముళ్ళు సందర్భంగా ఇంటికి వచ్చిన విద్యార్థిని అనంతరం ఈరోజు పాఠశాలకు వచ్చేందుకు మేనమామ శ్రీకాంత్ పాఠశాలలో దింపేందుకు వైరా రింగ్ తిరుగుతుండగా ట్రాక్టర్ని తప్పించబోయి లారీకి తగిలిన ద్విచక్ర వాహనం లారీ వెనక చక్రాల కింద పడి విద్యార్థిని హర్షశ్రీ నుజ్జునుజ్జు అయింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్న తల్లి శోకసముద్రంలో మునిగిపోయిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమిత్ షా ను కేబినెట్ నుండి భర్త రఫ్ చేయాలి

**–మాల జేఏసీ**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం: సాక్షాత్తు పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత రాసిన రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ బద్ధమైన పదవిని అనుభవిస్తూ అంబేద్కర్ పట్ల అనుచిత వాక్యలు చేసిన అమిత్ షా ను కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని మాలల జెయేసి నాయకులు డిమాండ్ చేసారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసినారు తధనంతరం అమిత్ షా ఫోటో కాల్చి నారు. ఈ కార్యక్రమం లో వర్గీకరణ వ్యతిరేక సమితి రాష్ట్ర కో కన్వీనర్ పల్లా రాజశేఖర్ మాల మహానాడు అధ్యక్షులు గుంతేటి వీరభద్రం కొట్టె సుధాకర్ నాయకులు పేరం మల్లయ్య లింగాల రవికుమార్ దాసరి శ్రీను ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ నాయకులు మర్రి ప్రకాష్ గోరింట్ల శాంతరావు కొప్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కేసముద్రం, డిసెంబర్ 18, (తరంగాలు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో దాత తోడేటి వెంకన్న గారి సహకారంతో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి గారి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు దాదాపు 15 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్య క్షేత్రంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవ్యజ బంధువుగా ఉండాలని, ప్రతి విద్యార్థి లిటిల్ టీచర్ కాన్సెప్ట్ ను పెంపొందించుకోవాలని, 100% ఫలితాలు సాధించేలా కృషి చేస్తూ బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించుకునేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని స్టడీ మెటీరియల్ ను ఉపయోగిస్తూ పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని పేర్కొంటూ, ప్రభుత్వ బడులకు దాతల సహకారం ఎంతో అవసరమని, ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత తోడేటి వెంకన్న గారిని ప్రశంసించడం జరిగింది. అదేవిధంగా మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన మైస శ్రీనివాసులు, మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థులని మన అందర్నీ పేదరికం నుంచి గట్టెక్కించడానికి చదువు ఒకటే మార్గమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకన్న, జిల్లా సైన్స్ అధికారి బి అప్పారావు, ప్రధానోపాధ్యాయులు బి రాజు, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇటలి అమ్మాయి ఇండియా అబ్బాయి

**–పెద్దల సమక్షంలో పెళ్లి**



హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 18 (తరంగాలు) ఖండాంతరాలు దాటిన ప్రేమ మూడు ముళ్ళ బంధంతో వారిని ఒకటి చేసింది.పవిత్ర ప్రేముకు చిహ్నంగా ఇటలి దేశము అమ్మయి ఇండియా దేశము అబ్బయిని మను వాడిన సంఘటన బుధవారం వరంగల్ నగరం లో చోటు చేసుకుంది. ఉద్యోగం చేస్తూ వారిద్దరు ప్రేమలో పడ్డారు ఖండాలు వెరైన ఒకరినొకరు ఇష్టపడ్డారు.ఇంట్లో ఒకరిని ఒకరు ఒప్పించి క్రైస్తవ సంప్రదాయ ప్రకారం వివాహం చేసుకున్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేట లో ఓయాసిస్ కాలనికి చెందిన కోడెపాక సదానందం ప్రసన్నరాణి దంపతుల ఏకైక కుమారుడు సూర్య ప్రీతం లండన్ దేశంలో సాఫ్ట్వేర్ ఉన్నత విద్య కోసం 5 సంవత్సరాల కిందట వెళ్లారు అక్కడ ఉద్యోగం స్థిరపడ్డారు తనతో పాటు ఇటలి దేశానికి చెందిన జెన్నిపేటలోని మోనిక పేటలోని దంపతుల కుమార్తె మార్తా పేటలోని ప్రేమలో పడ్డారు.ఒకరినోకరు అర్ధం చేసుకొని పెద్దలను ఒప్పించారు.వరంగల్ నగరంలో దేశాయిపేట సి.ఎస్.ఐ. చర్చ లో కుటుంబ సభ్యులు సమీక్షలో బుధవారం అట్టహాసంగా వివాహం చేసుకున్నారు.అనంతరం వెంకటేశ్వర గార్డెన్స్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన విందుకు నగరంలో పలువురు రాజకీయ నాయకులు బంధువులు తదితరులు పాల్గొన్నారు...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలి

**–మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి**




కేసముద్రం,డిసెంబర్ 18, (తరంగాలు) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. అజయ్ సారధి రెడ్డిఅన్నారు . బుధవారం మండలంలోని అమీనపురం గ్రామంలో సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశం కాసు సాయి చరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశ జాతి సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుందన్నారు. సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి మండల కేంద్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న రని అన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదలను నివారించవన్నారు. గత ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వలన అనేక ప్రమాదాలతో కోట్లాది రూపాయల ఆస్తిని కోల్పోయారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వమైన అగ్నిమాపక కేంద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని . ప్రజల పక్షాన అనునిత్యం ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వలన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, జిల్లా కార్యక సభ్యుడు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, కముటం ఉపేందర్, గుండెల కొమరయ్య, గుండు సోమయ్య ,అందె గురువయ్య. మంద శ్రీను. మడత నారాయణ.పూజారి రవి. సట్ల విజేందర్, చొప్పరీ వెంకటయ్య.ఎస్ కే ఇమామ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తేవాలి

**–రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, బి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల**

**–పాల్వంచలో క్రాస్ కంట్రీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తేవాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ, చింతల చెరువు కట్టపై క్రాస్ కంట్రీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ 10కె, 8కె రన్ లో ఒలంపిక్ జెండా ఊపుతూ కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను చదువులోనే కాక, క్రీడల్లో కూడా రాణించాలని గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వన్నె తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరవ బెటాలియన్ కమాండర్ ఎస్పీ శివప్రసాద్ రెడ్డి, డి వై ఎస్ ఓ పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డి ఆర్ జి.యుగంధర్ రెడ్డి,సెక్రటరీ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, బిఎన్. రమేష్, చైర్మన్ మహీధర్, అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ పి.నాగేందర్,కోచ్ గిరిప్రసాద్, ఇందు, అక్బర్, వెంకట్, నాగరాజు, క్రీడల అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాల పి ఈ టి లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల ఇంటింటి సర్వే

**–దరఖాస్తుదారుల వివరాలు పరిశీలిస్తున్న 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి**



మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్18 (తరంగాలు): మిర్యాలగూడ పట్టణంలోని 25 వ వార్డు సంతోష్ నగర్ కాలనీవాసులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గత ఏడాది డిసెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల లిస్టును పరిశీలించేందుకు ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి వార్డ్ ఆఫీసర్ సతీష్, లు ఇంటింటికి తిరిగి అర్హుల యొక్క జాబితాను ఆన్లైన్లో నమోదు చేశారు వారి వెంట కాలనీవాసులు, మామిడాల సుదర్శన్,గంజి లక్ష్మి,జయమ్మ, దుర్గ,నాగలక్ష్మి రమ్య,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,ఓరుగంటి శివ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ బాక్సింగ్ సెలక్షన్స్



మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 18 (తరంగాలు): మిర్యాలగూడలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ బాక్సింగ్ సెలక్షన్ టోర్నమెంట్లో నల్గొండ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి వివిధ విభాగాల్లో పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్–14 బాలికల విభాగంలో ఎస్.కే. ఫరియా, అండర్–17 బాలికల విభాగంలో నందిని, నిహారిక, అండర్–14 బాలుర విభాగంలో డి. దేవా, పి. రిషి కపూర్, పి. నవదీప్, అండర్–17 బాలుర విభాగంలో ఈ. గుణాకర్, పి. జశ్వంత్, సీనియర్ విభాగంలో ఎండి. జునేత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు వీరు హాజరవుతారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా డిప్యూటీ స్పోర్ట్స్ ఆఫీసర్ నర్సిరెడ్డి వీరందరిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాక్సింగ్ శిక్షకులు ఈ. రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బానోత్ సుమన్ కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేత

తరంగాలున్యూస్ డిసెంబర్ 17

చెన్నారావుపేట మండలం పాపయ్య పేటలో ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవలే బానోత్ సుమన్ హైదరాబాదులో యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది మృతుని కుటుంబం.. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు. మొగిలి వెంకట్ రెడ్డి సహకారంతో ధర్మ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య శంకర్ ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో.. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు మాజీ సర్పంచ్ బాలు నాయక్ నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షుడు భాస్కర్ భూక్య రాజు భూక్య సాలమ్మ వీరన్న రామోజీ అమర్ సింగ్ చిన్న దసురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




# ఎన్ హెచ్ ఎంలో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరని రెగ్యులర్ చేయాలి

**-ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**హైదరాబాద్,18డిసెంబర్,తరంగాలు:** నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగులందరని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయలేదని,అలాగే అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరనీ ఒక తాటి మీదకు తీసుకొచ్చి కార్పొరేషన్ కిందికి మార్చాలని,కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచి ఉద్యోగ సంఘ నాయకులతో మాట్లాడి న్యాయం చేయకుంటే త్వరలో దిశా, దశ నిర్ణయిస్తామని హెచ్చరించారు. గత 25 సంవత్సరాల నుంచి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయడంలేదని చెప్పారు.డీ.ఎస్.సి (డిస్టిక్ సెలక్షన్ కమిటీ) ద్వారా నియమితులైన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు.చాలా సంవత్సరాలకు పైగా జాతీయ ఆరోగ్య మిషన్ లో సేవలందిస్తున్నప్పటికీ ప్రభుత్వం సేవలను గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారామెడికల్,నాన్ పారామెడికల్ అని 510 జీవో వల్ల చాలామంది నష్టపోయారని, నష్టం జరిగిన ఉద్యోగులందరికీ కూడా ఒక కొత్త జీవో విడుదల చేసి నష్టం జరిగిన ఉద్యోగులకు జీవితాలకు వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న వైద్యులకు గత ప్రభుత్వం రెగ్యులర్ చేసిందని అదే రీతిలో ఆల్ క్యాడర్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఒకే సంస్థలో పనిచేసిన డాక్టర్ కు రెగ్యులరైజేషన్ రెండుసార్లు చేశారు,అక్కడ పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను ఎందుకు రెగ్యులరైజేషన్ చేయరని,డాక్టర్లకు ఎలా వర్తిస్తది సిబ్బందికి ఎలా వర్తించదు ఇది ఎలా సాధ్యం అలా చేయకుండా అందర్నీ రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అంతేకాకుండా రెండు దఫాలుగా హెల్త్ అసిస్టెంట్లకు కూడా ప్రభుత్వం రెగ్యులర్ చేసిందని వారిని పరిగణలోకి తీసుకొని నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం మీదనే తమ ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల జీవితాలు ఆధారపడి ఉన్నాయని , ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కరుణించి రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి మీడియా ద్వారా తెలిపారు.

## మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి ఎంఈఓ రత్నమాల గారికి వినతి సమర్పణ



**తరంగాలు న్యూస్ డిసెంబర్ 17**
చెన్నారావుపేట మండలం మరియు నెక్కొండ మండలం ఆదర్శ ఉపాధ్యాయులు, ఆదర్శ ఉపాధ్యాయుల యూనియన్ పిలుపుమేరకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల సాధనకై, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మోడల్ స్కూళ్లను, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ లో విలీనం చేసి 010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరికీ వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా ఒకే నోటిఫికేషన్ ద్వారా నియమించబడినటువంటి రెండవ దశలో నియమించబడిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసులు నోషనల్ ఇంక్రిమెంట్ దానితోపాటు 194 మోడల్ స్కూల్ లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులను ప్రొవైడ్ చేయాలని కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని సుదీర్ఘంగా మోడల్ స్కూల్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి వాటికి ఉన్నత స్థానంలో తీసుకెళ్లాలని అదేవిధంగా మోడల్ స్కూల్ లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని అమీనాబాద్ మరియు నెక్కొండ మోడల్ స్కూల్ టీ .ఎం. ఎస్. టి .ఏ విభాగం మరియు పి ఎం టి. ఏ టీ.ఎస్ నల్ల తీగల యాకయ్య ,మూడు మౌలాల్ వంగ సంతోష్ , ఎంఈఓ రత్నమాల గారికి తమ యొక్క విన్నపాన్ని సమర్పించడం జరిగింది. ఈ విషయానికి స్పందించి ఎంఈఓ గారు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది

## డాక్టర్స్ కాలనీలో పర్యటించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

**-ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే కేసులు నమోదు చేస్తాం**





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 18(తరంగాలు):**
నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, టూ టౌన్ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా డాక్టర్స్ కాలనీలో పర్యటించారు.ట్రాఫిక్ అంతరాయం కలగకూడదని డాక్టర్స్ కాలనీలో ప్రతి ఒక్క హాస్పిటల్ నిర్వాహకులు మెడికల్ షాప్ వారు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందేనని లేనియెడల కేసులు నమోదు చేస్తామన్నారు. డాక్టర్స్ కాలనీలో హాస్పిటల్ నిర్వాహకులు, మెడికల్ షాపు వారు రోడ్ల పై ఏర్పాటు చేసినటువంటి బోర్డులను ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్ పోలీస్ సిబ్బందితో కలిసి తొలగించారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ డాక్టర్స్ కాలనీలోకి రావాలి అంటే వాహనాలను రోడ్లపై నిలుపుదల చేయటం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి బోర్డులను ఏర్పాటు చేసిన, వాహనములను రోడ్లపై పార్కు చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట ట్రాఫిక్ సిబ్బంది చంద్రశేఖర్ క్రాంతికుమార్ నాగరాజు సుమన్ అక్రమ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల నమ్మకం

**-అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు**

**-పరకాలలో ఇంటింటి ఇందిరమ్మ సర్వేలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు**





**పరకాల,18డిసెంబర్,తరంగాలు :**
పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ అంటేనే ఒక నమ్మకమని పరకాల 5వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు.బుధవారం పట్టణంలోని ఐదవ వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో భాగంగా ఆరవ రోజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్రాంతిజ్యోతి డాక్టర్ రజిని రుద్రమ,ఎండీ యాకుబ్ పాషా,వార్డు అధికారి శ్యామ్,బొజ్జ రాధిక పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్,శ్రీకాంత్,సాయి ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**


**-ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు పని చేయాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టరేట్ లో భోజనశాల, ముఖ్య ప్రణాళిక అధికారి, రెవెన్యూ విభాగాలు,హౌసింగ్ సెక్షన్,లేడీస్ లాంజ్, స్ట్రాంగ్ రూం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ సమస్యలపై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని,వారి సమస్యలను ఓపిగ్గా వింటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టరేట్ లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల గదిని పూర్తి స్థాయిలో వినియోగించాలని కలెక్టర్ అన్నారు.విధులకు సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు.హౌసింగ్ సెక్షన్ ను తనిఖీ చేసిన కలెక్టర్,నిరుపేదలైన లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు. మనం అధికారులుగా ఉన్న సమయంలో పేదలకు సహాయం చేయాలనే దృక్పథంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

**-బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం,నూనె అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



**రాయపర్తి,18డిసెంబర్,తరంగాలు :**
ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించారు.రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండీ మధర్ సతీమణి సైదాబి ఇటీవల మరణించగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యం,ఆయిల్ క్యాన్ ను మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి,లేతాకుల సుధాకర్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు అశ్రఫ్ పాషా,బైరు యాకన్న,గూడెల్లి వెంకటయ్య, గాడిపెల్లి రాములు,సంకినేని ఎల్లస్వామి,కోల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ షమీమ్ అక్తర్ కు ఘన స్వాగతం





**వరంగల్ ప్రతినిధి,18 డిసెంబర్ ,తరంగాలు:**
ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు జిల్లా కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ లోని హరిత కాకతీయ హొటల్ కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వరంగల్, హనుమకొండ జిల్లాల అదనపు కలెక్టర్లు సంధ్యారాణి,వెంకట్ రెడ్డి మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి ప్రజలు, వివిధ వర్గాల నుండి వినతులు, అభిప్రాయాలను జస్టిస్ షమీమ్ అక్తర్ సేకరిస్తారని తెలిపారు.

# అదానీ స్కాంలతో దిగజారుతున్న దేశ ప్రతిష్ట





**హైదరాబాద్,18డిసెంబర్, తరంగాలు:**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ అండదండలతో అదానీ దేశంలోని వ్యవస్థలను, బ్యాంకులను మభ్యపెడుతున్నారని, అదానీ స్కాంలతో దేశ ప్రతిష్ట దిగజారిపోతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజభవన్ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,షబ్బీర్ అలీ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారని తెలిపారు.

## శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమ బంధు బిల్లును ప్రవేశపెట్టాలి

**-తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నేతలు**



**నల్లబెల్లి,18డిసెంబర్,తరంగాలు:**
శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమ బంధు బిల్లును ప్రవేశపెట్టాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు,జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య,డివిజన్ ఉపాధ్యక్షులు గూబరాజు అన్నారు.బుధవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఉద్యమకారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు పోరాటం చేసి పోలీస్ కేసులకు గురైన తెలంగాణ ఉద్యమకారులందరికీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,నెలకు 25 వేల పెన్షన్ సౌకర్యంతో పాటు ఉచిత బస్సు రైల్ సౌకర్యం కల్పించుటకు శీతాకాల శాసనసభ సమావేశాలలో ఉద్యమ బంధు బిల్లు ప్రవేశపెట్టి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్,కొత్తగట్టు ప్రభాకర్,బత్తిని మల్లయ్య,పరికి నవీన్,ఓదెల రవి, బొట్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## లేఆవుట్ కమిటీ సమావేశం



**వరంగల్, 18 డిసెంబర్, తరంగాలు :**
వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపల్ పరిధిలో లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిపై కమిటీ సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేశారు.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిటిసిపి రత్న కుమారి,జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ జోనా సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రోడ్ల భవనాల అధికారి జితేందర్ రెడ్డి, డిసిసిపి సాగునీటిపారుదల శాఖ, ల్యాండ్స సర్వే విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిబింబం



**-కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**



**పెద్దవంగర,18డిసెంబర్,తరంగాలు:**
ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, వాటిని ముందుకు తీసుకువెళ్లడంలో అందరి భాగస్వామ్యం అవసరమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. బుధవారం పెద్దవంగర మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు నిర్వహించబడిన ఇరుముడి మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులందరూ భక్తి,ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో పాల్గొనగా ఈ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నిండి, ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం మహత్తరమని ఆమె అన్నారు. ఈ మహోత్సవంలో అయ్యప్ప స్వామి భక్తులు, మండల ముఖ్యనాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు అధైర్య పడొద్దు

**-ప్రతిపక్ష పార్టీల మోసపు మాటలు నమ్మి అపోహలకు గురికావద్దు**

**రైతన్నలకు అండగా ఉంటానన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట,18డిసెంబర్,తరంగాలు:**
వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడ్డదని ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోవద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు.రుణమాఫీ కానీ రైతులు బ్యాంక్,పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,రుణం పొందిన ఖాతా నెంబరుతో కూడిన పత్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులను సంప్రదించి సంబంధిత పత్రాలను అందజేయాలని సూచించారు.వారు హనుమకొండ లో తన నివాస క్యాంప్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి ధ్రువపత్రాలను సమర్పిస్తారని తెలిపారు. అనంతరం తమ కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించి రుణమాఫీ కాకపోవడానికి గల కారణం తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



**హనుమకొండ,18డిసెంబర్,తరంగాలు:**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద గల జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం ఎదుట తెలుగు యువత నాయకులు పోతరాజు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది కార్మికులు,తెలుగు యువత నాయకుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతరాజు అనిల్ కుమార్ మాట్లాడుతూ తండ్రి ఎర్రన్నాయుడు బాటలో తనయుడు రామ్మోహన్ నాయుడు పయనిస్తున్నాడని అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా యువతకు స్పూర్తిదాయకంగా పనిచేస్తూ ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నరేష్ నాయక్,కంద్రాతి శ్రీకాంత్, యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టు సాగుతో సిరుల పంట

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**వరంగల్ ప్రతినిధి,డిసెంబర్18,తరంగాలు:**
పట్టు సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని దర్సు తాండ గ్రామంలో పట్టు పరిశ్రమ సాగు షెడ్డు నిర్మాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలు వేసి నష్టపోకుండా ఆదాయం వచ్చే పట్టు సాగు చేపట్టాలని, గ్రామ రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు. పట్టు పరిశ్రమ అధికారులను శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సూచనల మేరకు పట్టు పురుగుల పెంపకంలో పాటించాలన్నారు. కర్ణాటక రైతుల వలె పెట్టుబడి తో అధిక లాభం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ సంయుక్త సంచాలకులు అనసూయ సహాయ పట్టు పరిశ్రమ అధికారి అరవింద్, సంపత్,రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ పిలుపు మేరకు చలో రాజ్ భవన్







**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**హైదరాబాద్,18డిసెంబర్,తరంగాలు:** ఏఐసీసీ పిలుపుమేరకు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రులు,ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో అదానీ కలిసి దేశ సంపదను కొల్లగొట్టారని దేశాన్ని అభివృద్ధి పథంలో కాకుండా అవినీతిపథంలో దూసుకుపోయేలా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మణిపూర్ ఘటనలో కేంద్ర ప్రభుత్వం తీరు చాలా బాధాకరమన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కాంగ్రెస్ సైనికుల దేశం ప్రతిష్ట కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.దేశం బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న భావజాలంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రాష్ట్రం కోసం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు చాలా సంతోషమని కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంతన్న రోల్ మోడలని చెబుతూ అదానీ కుంభకోణాలపై జేపీసీ వేయాలన్న డిమాండ్లతో బుధవారం రాజ్ భవన్ కు మార్చ్ ఫాస్ట్ చేయడం జరిగిందని రామకృష్ణ తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళను చేరదీసిన కొత్తపేట గ్రామస్థులు



**కొత్తపేట,18డిసెంబర్,తరంగాలు:** మతిస్థిమితం లేని ఒక మహిళను కొత్తపేట గ్రామస్థులు చేరదీశారు. కొత్తపేట గ్రామంలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని మహిళా కూర్చొని ఉండడాన్ని గమనించిన గ్రామస్థులు మంచి మనసుతో ఆమెను గమనించి చేరదీసి ఆమెకు భోజనం పెట్టి చేరదీశారు.సదరు మహిళను గ్రామస్థులు తన నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మతిస్థిమితం లేని మహిళను ఆదరించి తగిన సహాయ సహకారాలు అందించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు యాదవ్,హెూటల్ పిట్టల రాజు,దేవరకొండ సురేష్,తదితరులు పాగొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్

**పలు మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ**







**రాయపర్తి,18డిసెంబర్, తరంగాలు :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు హలవత్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారిని ఇంటి వద్ద పరామర్శించారు.అదేవిదంగా అదే గ్రామానికి చెందిన మాలోత్ వసుంధర్ తండ్రి మాలోత్ చంద్యా నాయక్,గుగులోత్ ఖీమా కూతురు హలావత్ కౌల్యా మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధిత కుటుంబాలను పరామర్శించారు.అంతకుముందు మృతుల పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బందు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు జాజు నాయక్, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, భాషాబోయిన సుధాకర్,కో ఆఫ్షాన్ అశ్రఫ్ పాషా, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మోదీ,వ్యాపార మోసగాడు అదానీ కలిసి దేశ ప్రతిష్టను దెబ్బతీసిన బడా చోరులు

**-చలో రాజ్ భవన్ ర్యాలీలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



**హైదరాబాద్,18డిసెంబర్, తరంగాలు:** మోదీ,వ్యాపార మోసగాడు అదానీ కలిసి దేశ ప్రతిష్టను దెబ్బతీసిన బడా చోరులని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం నెక్లెసు రోడ్డు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీతో చలో రాజ్ భవన్ కార్యక్రమం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.దేశ ప్రధాని మోదీ వ్యాపార మోసగాడు అదాని కలిసి దేశ ప్రతిష్ట ను దెబ్బ తీసిన బడా చోరులంటూ,గౌతమ్ ఆదానీకి ప్రధాని మోదీ దేశ సంపద దోచి పెడుతున్నారని,దేశ ప్రజలు మేల్కొవాలని పిలుపునిచ్చారు. అదానీ అవినీతి.. మోసం.. మని లాండరింగ్,మార్కెట్ మానిపులేషన్ వంటి వాటితో దేశ ప్రతిష్ట దెబ్బతిసిన దేశ ద్రోహుల పార్టీ బీజేపీ అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు దీప దాస్ మున్సి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్ర మార్క,రాష్ట్ర మంత్రులు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# లోడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులపై అవగాహనా సదస్సు







**వరంగల్,18డిసెంబర్,తరంగాలు:** ఈనెల 16 నుండి 18 వరకు లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు ప్రజాస్వామ్యం,ప్రజల హక్కులు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ చెన్నా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెంగళూరు వారి ఇండియన్ సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా యువతీ,యువకులను చైతన్యవంతులను చేసి భారత రాజ్యాంగం కల్పించే హక్కులు,బాధ్యతలు,విధులు గురించి వాటి యొక్క పరిస్థితులు గురించి రాష్ట్ర కోఆర్డినేటర్ కరుణా రావు వివరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లోడీ సర్వీస్ సొసైటీ,రికార్డు సర్వీసెస్ సొసైటీ,సిరి సాంఘిక సేవ సంస్థతో పాటు ఎఫ్ఎంఎం సోషల్ ఎన్జీవో,యువకులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన టీజీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్



**వర్ధన్నపేట,18డిసెంబర్,తరంగాలు:** తాటిచెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయలైన గీత కార్మికుడిని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్,నాగపురి వెంకటేష్ గౌడ్ లు పరామర్శించారు.మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన కల్లుగీత వృత్తిదారుడు ముత్యం ఏకాంబ్రం గౌడ్ బుధవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కిందపడిన ఘటనలో తన రెండు చేతులు పూర్తిగా విరిగి తీవ్ర గాయాలయ్యాయని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ తెలిపారు.దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని,బాధితుడికి భార్య, చదువుకునే ఇద్దరు పిల్లలు ఉన్నారని వారికి ప్రభుత్వమే అండగా ఉండాలని కోరారు. అంతేకాకుండా తన వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని ఇది ప్రభుత్వ వైఫల్యమని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లో ప్రభుత్వం ఏర్పాటు కాగానే గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తామని చెప్పి అధికారం వచ్చి సంవత్సరం గడిచినా ఇచ్చిన హామీలు ఒక శాతం కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు.ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గీత కార్మికుల పైన దాడులు మానుకొని గీత కార్మికుల రక్షణకై నడుంబించాలని,కలుగీత కార్పోరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బాధితుడికి రెండు చేతులు విరిగి నరాలు తెగినందున ఆరోగ్యశ్రీ వర్తించడం లేదని,తన వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించి 10 లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గీత కార్మికుల రక్షణ కవచాలు పూర్తిస్థాయిలో అందించాలని లేని యెడల తెలంగాణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఆఫీసుల ఎదుట ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గతంలో ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్,కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ రాష్ట్రంలో ఏ గీత కార్మికుడు అయిన ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడితే 24 గంటల్లో తక్షణ సహాయం 25వేల రూపాయలు అందించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారాన్ని కూడా రెండు నెలలలో అందించేవారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుండి ప్రమాదవశాత్తు గాయపడిన, మరణించిన గీత కార్మికులకు అందవలసిన తక్షణ నష్టపరిహారం ఇవ్వడం లేదని తెలిపారు.రాష్ట్రంలో రోజుకు పదుల సంఖ్యలో గీతా కార్మికులు ప్రమాదానికి గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.తక్షణమే ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేసి గీత కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకుంటే రాబోయే స్థానిక ఎన్నికలలో గౌడ జాతి మోకు దెబ్బ రుచి చూపిస్తామని హెచ్చరించారు.గీత కార్మికుని పరామర్శించిన వారిలో గౌడ సంఘం నాయకులు చెంగల ఏకాంబరం గౌడ్,సాగర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

# నీజాయితీతో పని చేసి ప్రజల మన్ననలను పొందండి





**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**స్టేషన్ ఘనపూర్,18డిసెంబర్,తరంగాలు:** నీజాయితీతో పని చేసి ప్రజల మన్ననలను పొందాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏసిపి అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ఘన్ పూర్ ఏసిపి అంబర్ కిషోర్ ఝా కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసిపి కార్యాలయంకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా,సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయంకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు,ఏసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు,గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు,దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిషన్ అడిగి తెలుసుకోవడంతో పాటు,పెండింగ్ లో వున్న ఎస్టీ,ఎస్సీ కేసులు,ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్-డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు,బ్యాంకులు,ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చోరవ చూపించాలని,నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు,నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని,చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తు సమాచార సేకరణ అవసరమని,క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ,ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ తనిఖీలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,ఎ.ఎస్పీ మన్నన్ భట్, ఏసిపి భీం శర్మ,స్టేషన్ ఘనపూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు,ఇన్స్‌స్పెక్టర్ జి.వేణు, రఘునాథ్ పల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ లు వినయ్ కుమార్,రమేష్,నవీన్ కుమార్, నరేష్,శ్రవణ్ కుమార్ తోపాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో ఏకవీరా దేవి ఆలయ పునరుద్ధరణ





**-జిల్లా కలెక్టర్ శడాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి,18 డిసెంబర్, తరంగాలు:** కాకతీయుల కాలంలో నిర్మించిన కాకతీయ ఇలవేల్పు ఏకవీరా దేవి ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం కలెక్టర్ మొగిలిచర్ల గ్రామంలో పర్యటించారు. శిథిలావస్థకు చేరుకున్న ఆలయాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ,పర్యాటక , రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు.ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. మొగిలిచెర్ల గ్రామ చరిత్ర, ఏక వీర దేవాలయ చరిత్రను టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్య



విపులంగా కలెక్టర్ కి వివరించారు. వందల సంవత్సరాల క్రితం కాకతీయులు నిర్మించిన ఎకవీర దేవి ఆలయాన్ని పరిరక్షించాలని, ఆలయ అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని, పురావస్తు శిల్పాలను పరిరక్షణ చేయాలని, ఇతర మౌలిక సదుపాయలను ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ జిల్లా అధికారి మల్లు నాయక్ ను కలెక్టర్ ఆదేశించారు. పునరుద్ధరణ పనులను చేపట్టి ఆలయాన్ని ప్రజలు , పర్యాటకులకు సందర్శనార్థం అందుబాటులోకి తేవాలని సూచించారు. వాటికి కావాల్సిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఆలయ భూములకు సంబంధించి సర్వే చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు గ్రామంలో వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న శిల్పాలను ఒకే చోట భద్రపరిచి ప్రదర్శనకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక అధికారి శివాజీ,జిల్లా పురావస్తు శాఖ మల్లు నాయక్,తహసీల్దార్ రియాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

# జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం అవసరం

**-ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి**




**వరంగల్ ప్రతినిధి ,18 డిసెంబర్, తరంగాలు** జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం అవసరమని ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. రుణ లక్ష్యాలు బ్యాంకర్లు పూర్తి చేయాలని కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లాస్థాయి డీసీసీ, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలకు గాను 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1231 కోట్ల రూపాయలు అందించారని వివరించారు.వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా సెప్టెంబర్ వరకు రూ.2136 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 765 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 3008 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 492 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2024 వరకు 9536 మంది లబ్ధిదారులకు 100 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ ఎం ఈ, స్టాండ్ అప్ ఇండియా, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, విద్య విద్య రుణాల లాక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు డి ఆర్ హెచ్ మహేష్, ఆర్బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, డీఆర్డీఓ కౌసల్యాదేవి,వ్యవసాయ అధికారి,పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలి

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**హైదరాబాద్,18డిసెంబర్, తరంగాలు:** అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో రాజ్ భవన్ నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీ ఆర్థిక అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డి,ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి,టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అమెరికాలో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార,ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీసాయన్నారు.అదానీపై ఆర్థిక అవకతవకలు,నేరారోపణలు,అవినీతి,మోసం, మని లాండరింగ్,మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని,అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు,విద్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదంటూ మండిపడ్డారు.ప్రజా వ్యతిరేక, నిరంకుశ బీజేపీ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**





**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్18,తరంగాలు** సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సూచించారు.బుధవారం వరంగల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు కాపుల కనపర్తి, గవిచర్ల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,నెక్కొండ అలంకానిపేట లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు,వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలన్నారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాల కోసం నిర్మించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ డిఎండిఓ డాక్టర్ ప్రకాష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రహేలా తన్వీర్, డాక్టర్ సుమన్ ,డాక్టర్ అర్చన, డాక్టర్ అఖిల్ , పల్లె దావకాన డాక్టర్లు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్

## మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం.. 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్..!



స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న ఊహాగానాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుండడంతో మార్కెట్లన్నీ కుదేలవుతున్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ నష్టపోయాయి. బీఎస్‌ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి.

# పసిడి కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్..! తులం ధర ఎంత పలుకుతుందంటే..?

పసిడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టగా.. వెండి ధర స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర నిలకడగా కొనసాగుతున్నది. ఈ క్రమంలో దేశీయ మార్కెట్‌లో పుత్తడి ధర పతనమైంది. దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల బంగారంపై రూ.200 తగ్గి తులానికి రూ.79,100కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. గత మూడురోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం బుధవారం రూ.500 పెరిగి.. కిలో ధర రూ.92వేలకు ఎగిసింది. ప్రస్తుతం బంగారం విషయంలో పెట్టుబడిదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని ప్రకటించనున్నది. అయితే, ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారంపై పెట్టుబడుల విషయంలో అప్రమత్తం వ్యవహరిస్తున్నారు. ఎంసీఎక్స్‌లో గోల్డ్ రేటు రూ.74



పెరిగి.. పది గ్రాముల ధర రూ.76,945కి చేరుకుంది. ఫెడ్ రిజర్వ్ నిర్ణయంపై బంగారం ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక వెండి ధర ఎంసీఎక్స్‌లో కిలోకు రూ.90,830కి చేరింది. ఆసియా ట్రేడింగ్ సెషన్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్ 0.08శాతం పెరిగి ఔన్స్‌కు 2,664.10 డాలర్లకు చేరుకుంది యూఎస్ రిటైల్ సేల్స్ ఊహించినదాని కంటే మెరుగ్గా ఉన్న నేపథ్యంలో బంగారం ధరలు తగ్గాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్‌లో వెండి ఔన్స్‌కు 30.92 డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నది. ఇక దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.77,840 పలుకుతున్నది. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.77,840 వద్ద కొనసాగుతున్నది. హైదరాబాద్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.77,840 పలుకుతున్నది.

# మార్కెట్ రేసులో ఎలక్ట్రిక్ కార్ల వెనుకంజ..

### ఈ విభాగంలో స్కూటర్లదే దూకుడు

వాహనాల అమ్మకాల పరంగా ప్రపంచంలో మూడోస్థానంలో మన దేశం ఉంది. అత్యధిక జనాభా, సుస్థిర రాజకీయ వ్యవస్థ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ప్రగతి, ప్రజల ఆదాయాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ కార్లు వినియోగం విపరీతంగా పెరగాలి. కానీ అందుకు భిన్నంగా విక్రయాలు సాగుతున్నాయి. వీటి వినియోగంలో చైనాలో 30 శాతం, అమెరికాలో 12 శాతానికి పైగా ఉండే, మన దేశంలో మాత్రం ఏడు కంటే తక్కువగా



ఉంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం క్రమంగా పెరుగుతోంది. అది కేవలం స్కూటర్లకు పరిమితమైంది. కార్ల వినియోగం అతి తక్కువగా ఉంది. భారతీయ మార్కెట్ లో టాటా మోటార్స్ ఆధిపత్యం చెలాయిస్తోంది. దాని వెనుక హ్యుందాయ్, మహీంద్రా, కియా, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్స్ ఉన్నాయి. దేశంలో 2030 నాటికి ఈవీల శాతం 30కి పెరగాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇది కొంచె కష్టమే అయినప్పటికీ ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్లాలని భావిస్తోంది.

# గబ్బా టెస్ట్ డ్రా.. టీమిండియా WTC ఫైనల్ ఆశలు సజీవం..!

బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో ఆస్ట్రేలియా-భారత్ మధ్య జరిగిన మూడో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ WTC పాయింట్ల పట్టికలో భారత జట్టు మూడవ స్థానంలోనే కొనసాగుతున్నది. అయితే, ఫైనల్‌కు చేరుకోవాలన్న భారత్ ఆశలు సజీవంగా నిలిచాయి. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. గబ్బా టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారత్‌కు 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా ఎనిమిది పరుగులు చేసింది. ఈ సమయంలో వరుణుడు మ్యాచ్‌కు ఆటంకం కలిగించగా.. ఇద్దరు కెప్టెన్లు మ్యాచ్‌ను డ్రాగా ముగించాలని నిర్ణయించారు.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేసింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్ 260 పరుగుల వద్ద ముగిసింది. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 185 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఏడు వికెట్లు కోల్పోయి 89 పరుగులు చేసింది. ఆ తర్వాత ఆసిస్ డిక్లేర్




చేశారు. దాంతో 274 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతున్నది. డ్రా నేపథ్యంలో ఇరుజట్లు పాయింట్లు పంచుకోవడంతో.. టీమిండియా పాయింట్లు 57.29 నుంచి 55.88కి పడిపోయాయి. పాయింట్ల పట్టికలో భారత్ మూడో స్థానంలో ఉండగా.. దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉన్నది. WTC 2023-25 సైకిల్‌లో ఫైనల్‌కు చేరుకోవాలంటే.. భారత్ తప్పనిసరిగా రాబోయే రెండు మ్యాచ్‌లలో తప్పనిసరిగా ఓటమి నుంచి గట్టెక్కాల్సిందే.

# స్పోర్ట్స్

## రిటైర్మెంట్ ప్రకటించిన స్పిన్నర్ అశ్విన్




ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లో జరిగిన మూడవ టెస్టు చివరి రోజు అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించేశాడు. టెస్టు కెరీర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు అశ్విన్. అతను 106 టెస్టుల్లో 24 యావరేజ్‌లో 537 వికెట్లు తీసుకున్నాడు. అనిల్ కుంబ్లే తర్వాత రెండో స్థానంలో ఉన్నాడతను. కుంబ్లే 132 టెస్టుల్లో 619 వికెట్లు తీసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్‌లో .. అశ్విన్ అడిలైడ్ టెస్టులో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను 53 రన్స్ ఇచ్చి ఓ వికెట్ తీసుకున్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన హోం సిరీస్‌లో అతను కేవలం 9 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అశ్విన్ టెస్టుల్లో 3503 రన్స్ చేశాడు. దాంట్లో ఆరు సెంచరీలు, 14 అర్ధశతకాలు ఉన్నాయి. క్రికెట్ ఆల్‌రౌండర్లలో అశ్విన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. మూడు వేల రన్స్, 300 వికెట్లు తీసిన 11 ఆల్‌రౌండర్ల లిస్టులో అతను ఉన్నాడు.రికార్డు స్థాయిలో అశ్విన్ 11 సార్లు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. మేటి స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్‌తో సమానంగా నిలిచాడతను.

# టీ20 ర్యాంకింగ్స్ టాప్-3లోకి మందన

**దుబాయ్**

భారత మహిళల స్టార్ క్రికెటర్ స్మృతి మందన తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తాచాటింది. మంగళవారం విడుదలైన ర్యాంకింగ్స్‌లో మందన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని 734 పాయింట్లతో రెండో ర్యాంక్‌కు చేరుకుంది. రెండు ర్యాంక్‌లు చేజార్చుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 13వ ర్యాంక్‌కు పడిపోయింది. ఇటీవల ఆస్ట్రేలియాతో ఆఖరి వన్డేలో సెంచరీ చేయడం ద్వారా మందన తన ర్యాంకింగ్స్‌ను మెరుగుపర్చుకుంది. మరోవైపు టీ20 ర్యాంకింగ్స్‌లోనూ 741 పాయింట్లతో ఒక స్థానం ఎగబాకిన మందన మూడో ర్యాంక్‌కు చేరుకుందో



MOVIES TIME
గురువారం 19 ,డిసెంబర్ 2024
తరంగాలు
Tharangalu Daily News Paper



# రెమ్యునరేషన్ పెంచేసిన కీర్తి సురేష్..

## ఎన్ని కోట్లంటే..

హీరోయిన్ కీర్తి సురేష్ గురించి పరిచయం అక్కర్లేదు. మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ ఓ స్టార్ డమ్ సంపాదించుకుంది. ఇటీవలే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. డిసెంబర్ 12న తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోనితో కలిసి ఏడడుగులు వేసింది. వీరి పెళ్లి వేడుకకు సినీ ప్రముఖులు, బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. కీర్తి సురేష్, ఆంటోని పెళ్లి ఫోటోస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇదిలా ఉంటే.. ఇన్నాళ్లు దక్షిణాదిలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న కీర్తి.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుంది. బేబీ జాన్ సినిమాతో నార్త్ అడియన్స్ ముందుకు వస్తుంది. ఇందులో వరుణ్ ధావన్ హీరోగా నటించాడు. బేబీ జాన్ సినిమాతో తొలిసారి ప్రేక్షకులను పలకరించనుంది. ఇప్పటివరకు కీర్తి నటించిన సినిమా పెద్దగా హిందీలో రిలీజ్ కాలేదు. ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగతున్నాయి. అయితే ఈ సినిమా కోసం కీర్తి భారీగానే డిమాండ్ చేస్తుందట. బేబి జాన్ సినిమాకు కీర్తి సురేష్ ఏకంగా రూ. 4కోట్ల పారితోషికం తీసుకుంటుంది. తమిళంలో విజయ్ దళపతి నటించిన తేరీ సినిమాను తెరకెక్కించారు. ఇప్పుడు ఇదే సినిమాను ఇప్పుడు హిందీలో రీమేక్ చేస్తున్నారు. దీనికి దర్శకుడు అట్లీ సహా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.




# ప్రభాస్ రాజాసాబ్ విడుదల వాయిదా..? టీజర్ రన్ టైం ఫైనల్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న చిత్రం రాజాసాబ్ . మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. సినిమా షూటింగ్‌కు సంబంధించి అభిమానుల్లో నెలకొన్న డైలామాకు చెక్ పెట్టాడు మారుతి. ఈ డైరెక్టర్ బచ్చలమల్లి ప్రమోషనల్ ఈవెంట్‌లో రాజాసాబ్ షూటింగ్ పూర్తయిందని క్లారిటీ ఇచ్చేశాడు. అయితే రాజాసాబ్ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి మూవీ లవర్స్‌ను నిరాశ చెందేలా చేస్తుంది. రాజాసాబ్ విడుదల వాయిదా పడిందని వార్తలు వస్తుండగా.. మరోవైపు మీరు ఏ డేట్‌కు చూడాలనుకుంటే బాగుంటదో అదే తేదీన రాజాసాబ్ వస్తుందని మారుతి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి రాజాసాబ్ విడుదలపై మేకర్స్ నుంచి అధికారికంగా ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలి. అంతేకాదు రాజాసాబ్ టీజర్ రన్‌టైం 2 నిమిషాల 15 సెకన్లు అని ఇన్‌సైడ్ టాక్. రాజాసాబ్ మోషన్ పోస్టర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రంలో మలబారు సోయగం మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# పవన్ కల్యాణ్ ఓజీ సాంగ్‌లో డీజే టిల్లు భామ..!


టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ . సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోందిఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్ అండ్ ఫ్యాన్స్. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు



# తండేల్ శివశక్తి సాంగ్ రిలీజ్ టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్ . చందూ మొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా తండేల్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. శివశక్తి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 22న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. చైతూ, సాయిపల్లవి శివతాండవం చూపించబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# గేమ్ ఛేంజర్' నుంచి మరో సాంగ్.. ధోప్' ప్రోమో రిలీజ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్ . తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టార్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి మరోసాంగ్‌ను విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి 'ధోప్' అనే పార్టీ సాంగ్‌ను డిసెంబర్ 21న రిలీజ్ చేయునున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా సాంగ్ ప్రోమోను పంచుకున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**